ప్రజాశక్తి

గురువారం 7 మార్చి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వెలిగొండ ప్రాజెక్టును

జాతికి అంకితం చేసిన సిఎం జగన్

- వచ్చే సీజన్‌లో నీటిని విడుదల చేస్తామని వెల్లడి
- జూన్-జులైలో నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి ఇస్తామని ప్రకటన

మాట్లాడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రారంభోత్సవంలో సిఎం జగన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసిపి ఇన్‌ఛార్జులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల, మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా పెద్దదోర్నాల మండలంలోని కొత్తూరు గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలోని సొరంగ మార్గాల వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. తొలుత వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన ఫొటో ప్రదర్శన తిలకించారు. వెలిగొండ ప్రాజెక్టులో కీలకమైన సొరంగ మార్గాల్లో కొంత దూరం ప్రయాణించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సిఎం జగన్ మాట్లాడారు. కరువు ప్రాంత ప్రజలకు వెలిగొండ ప్రాజెక్టు వరమన్నారు. దివంగత సిఎం డాక్టర రాజ.శేఖరరెడ్డి ఈ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారన్నారు. అప్పట్లో అధిక మొత్తంగా పనులు జరిగాయన్నారు. వెలిగొండ ప్రాజెక్టులో కీలకమైన సొరంగ మార్గాల పనులను పూర్తిచేసి జాతికి అంకితం చేసే అవకాశం తనకు కలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. తండ్రి రాజశేఖరరెడ్డి చేపట్టిన ఈ ప్రాజెక్టును తనయుడిగా తాను ప్రారంభి ంచడం నిజంగా అదృష్టమేనన్నారు. వెలిగొండ ప్రాజెక్టులో కీలకమైన పనులన్నీ పూర్తయినట్లు చెప్పారు. శ్రీశైలం జలాశయంలో 820 అడుగుల్లో నీరు ఉందన్నారు. 840 అడుగులకు నీరు చేరగానే వెలిగొండకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు వినియోగంలోకి వస్తే 4.47లక్షల ఎకరాలకు సాగురు అందుతుందన్నారు. 15.25లక్షల మందికి తాగునీరు అందిస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలో 23 మండలాలు, నెల్లూరు జిల్లాలో 5 మండలాలు, కడప జిల్లాలో 2 మండలాలు వెలిగొండ పరిధిలో ఉన్నాయన్నారు. వెలిగొండ జలాలరాకతో కరువు పీడిత ప్రాంతం సస్యశ్యామలం కానుందని చెప్పారు.

నిర్వాసితులను ఆదుకుంటాం

వెలిగొండ కోసం త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకుంటామన్నారు. వారికి అవసరమైన రూ. 1,200 కోట్ల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజిని వచ్చే జూన్ లేదా జులైలో అందిస్తామన్నారు. అదే సీజన్‌లో నీటిని వెలిగొండకు విడుదల చేసే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఈ లోగా వర్షాలు పడే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోసారి సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత పై కార్యక్రమాలన్నీ జరిగిపోతాయన్నారు.

వెలిగొండపై శ్రద్ధ చూపని చంద్రబాబు

కరువు పీడిత ప్రాంతంలో నిర్మిస్తున్న వెలిగొండ ప్రాజెక్టుపై గత సిఎం చంద్రబాబు ఏమాత్రం శ్రద్ధ చూపలేదని సిఎం జగన్ విమర్శించారు. వెలిగొండలో కీలకమైన సొరంగాలను పూర్తి చేయడంలో చంద్రబాబు విఫల మయ్యారన్నారు. మొదటి, రెండవ సొరంగాలు కలిపి 37.6 కిలో మీటర్లు ఉంటుందన్నారు. డాక్టర్ రాజశేఖరరెడ్డి హయాంలో 20 కిలో మీటర్లు పని జరిగిందన్నారు. చంద్రబాబు కాలంలో జరిగిన పని కేవలం 6.6 కిలో మీటర్లు మాత్రమేనన్నారు. మిగిలిన 11 కిలో మీటర్ల మేర సొరంగాల తవ్వకాలను తాను పూర్తి చేశానని చెప్పారు. మొదటి సొరంగాన్ని 2021 జనవరి 13న పూర్తి చేసినట్లు తెలిపారు. రెండవ సొరంగాన్ని గత నెలలో పూర్తి చేసి నేడు జాతికి అంకితం చేసినట్లు తెలిపారు.

చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
చెవిరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించాలి

యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో తాటిపర్తి చంద్రశేఖర్ వైసిపి తరపున పోటీ చేస్తారని, భారీ మెజార్టీతో గెలిపించాలని సిఎం జగన్ కోరారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డిని చూపుతూ ఒంగోలు పార్లమెంట్ స్థానానికి వైసిపి తరపున పోటీ చేస్తున్నారని, ఇక్కడి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మంచి ఎంపీగా చెవిరెడ్డి మీకు అండగా ఉంటారని చెప్పారు. అనంతరం మార్కాపురం వైసిపి అభ్యర్థిగా అన్నా వెంకట రాంబాబును, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందురు నాగార్జునరెడ్డిని పరిచయం చేశారు. వీరందరినీ వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంత్రి మేరుగ నాగార్జున, బుర్రా మధుసూదన్, ఇతర ఎమ్మెల్యే అభ్యర్థులు ముందుకు రాగా... మీ నియోజక వర్గాలకు వస్తాను... అక్కడి ప్రజలకు పరిచయం చేస్తానని జగన్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి, పురపాలకశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యేలు కుందురు నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు ▶ 2లో

అన్నదాతలపై నిర్బంధాలు, దాడులు

- కార్పొరేట్లకు రాయితీలు
- 14న ఢిల్లీలో మహా పంచాయతీని జయప్రదం చేయండి
- సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశానికే అన్నం పెట్టే అన్నదాతలపై నిర్బంధాలు, దాడులు, హత్యాకాండలు సాగిస్తూ, దేశ సంపదను కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతూ, వారికి రాయితీలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో ఇంటికి పంపాలని ఎస్‌కెఎం, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 14న కిసాన్ సంయుక్త మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మహా పంచాయతీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రైతాంగ ఉద్యమంలో చీలికలు తెచ్చి, రైతాంగ ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేశారన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా లోని పంజాబ్‌కు చెందిన కొన్ని రైతాంగ సంఘాలను చర్చల పేరుతో పిలిచి అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు నమ్మబలికి, పంటల మద్దతు ధరకు చట్టబద్ధత చేయలేదన్నారు. ప్రభుత్వ మోసాన్ని గుర్తించిన రైతు సంఘాలు చివరకు సంయుక్త కిసాన్ మోర్చాతో కలిసి ఈనెల 14న నిర్వహించే మహా పంచాయతీలో పాల్గొనేందుకు ముందుకు రావడం ఆహ్వానించదగిన పరిణమమన్నారు. కేవలం ఎన్నికలలో లబ్ధి పొందేందుకే మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, డాక్టర్ స్వామినాథన్ లకు భారత రత్నాలు ఇచ్చారని గుర్తు చేశారు. రైతాంగా ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు. 14న ఢిల్లీ మహా పంచాయతీ కార్యక్రమానికి సంఘీభావంగా మండల కేంద్రాలు, జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ రైతుల రుణాలు మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వీరారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర సి టు ప్లస్ 50 శాతం ఇవ్వడంతోపాటు, చట్టబద్ధత కల్పించేంతవరకు పోరాటం ఆగదు అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను ▶ 2లో

ఇవిఎంలకు పటిష్ట భద్రత

బాపట్లజిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ఇవిఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పార్లమెంట్, శాసనసభ-2024 ఎన్నికలకు అవసరమైన ఇవిఎం యంత్రాలు కట్టుదిట్టమైన భద్రత మధ్య సిద్ధంగా ఉంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల మార్కెట్ యార్డ్ లోని ఇవిఎం గోదామును వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఇవిఎంలను ఎన్నికల్లో వినియోగించున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలకు మించి 20 శాతం అదనంగా ఇవిఎంలను సమకూర్చుకోవాలని ఎన్నికల కమిషన్ సూచించిందన్నారు. అందులో భాగంగా 120 శాతంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం 1,812 బ్యాలెట్ యూనిట్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. కంట్రోల్ యూనిట్లు 1,812, 1,963 వివి ప్యాట్స్, 130 శాతం ఇవిఎంలు గోదాములో సిద్ధంగా ఉంచామన్నారు. ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులకు ఇవిఎం యంత్రాల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలన్నారు. ఇందుకోసం నియోజక వర్గానికి 20 చొప్పున ఇవిఎంలు వినియోగించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలిచ్చిందన్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో 120 యంత్రాలను శిక్షణ కోసం కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ సిహెచ్. సత్తిబాబు, ఆరు నియోజక వర్గాల ఇఆర్ఒ లు, ఇవిఎం గోడౌన్ జిల్లా నోడల్ ఆఫీసర్ సుధాకర్ బాబు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, కలెక్టరేట్ ఎఒ కష్ణకాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య పాల్గొన్నారు.

జగన్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక సంస్థలను సిఎం జగన్ నిర్వీర్యం చేశారని, ఇలాంటి వ్యక్తిని రానున్న ఎన్నికలలో ఓడించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి. రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. పంచాయతీల పట్ల ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ జిల్లా, రాష్ట్ర నాయకులు బుధవారం ధర్నా నిర్వహించి అనంతరం సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలపై 16 డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం జగన్మోహన్ రెడ్డి తమ నిధులు, అధికారాలు, విధులను దొంగిలించారన్నారు. వాటిని తిరిగి ఇవ్వమని రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని పార్టీలు టిడిపి, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం చివరకు అధికార పార్టీ వైసిపికి చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పిటిసిలు గత మూడు సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశారన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని రాజేంద్రప్రసాద్ విమర్శించారు. 12,918 గ్రామాలలోని 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ-పార్లమెంట్ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి, అధికార వైసిపిని ఓడించడానికి రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, గౌరవ సలహాదారులు వీరభద్రాచారి, ఉపాధ్యక్షులు రావెళ్ల సుధాకర్, సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్ పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న నాయకులు

వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన సిఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

, బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జడ్‌పిటిసి వెన్నా ఇందిర, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జలవనరుల శాఖ అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరాశలో ర్వాసితులు...!

మార్కాపురం : వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు మరోసారి నిరాశకు లోనయ్యారు. సిఎం జగన్ వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేసిన అనంతరం చెప్పిన మాటలు వారికి రుచించలేదు. ఆర్అండ్ఆర్ ప్యాకేజి విషయంలో మరికొద్ది నెలలు వాయిదా వేశారు. నీటిని విడుదల సమయంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇస్తామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు ముంపులో 11 గ్రామాలు ఉన్నాయి. 7,318 మందికి ప్యాకేజి అందించాలి. వీరందరినీ వన్‌టైం సెటిల్‌మెంట్ క్రింద బలవంతంగా అంగీకరింపజేశారు. అ విధంగా ఒక్కో నిర్వాసితుడికి రూ. 12.50 లక్షలు ఇవ్వాల్సి ఉంది. ప్యాకేజీ పైకం పెంచాలని కోరినా ఫలితం లేదు. పునరావాస కాలనీలో ఐదు సెంట్ల ఇంటి స్థలంతో పాటు 5.50లక్షల ప్యాకేజి ఇవ్వాల్సి ఉంది. వన్‌టైం సెటిల్‌మెంట్ కావడంతో ఐదు సెంట్ల స్థలం కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. నిర్వాసితులు సిఎం జగన్‌ను కలిసేందుకు అధికారులు ససేమిరా అన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా అంతగా చొరవ చూపలేదు.

అన్నదాతలపై నిర్బంధాలు..దాడులు

(మొదటిపేజీ తరువాయి)

200 రోజులకు పెంచాలన్నారు.ఎఐటియుసి జిల్లా నాయకులు పివిఆర్.చౌదరి మాట్లాడుతూ లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకుడు ఆర్. మోహన్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకుడు వి. బాలకోటయ్య, వి. హనుమారెడ్డి, పిఒడబ్ల్యు రాష్ట్ర నాయకులు పద్మ, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నాగరాజు, ఎఐటియుసి జిల్లా నాయకులు ఎస్‌డి. సర్దార్, ఉప్పుటూరి ప్రకాశ రావు, విద్యార్థి జేఏసీ నాయకులు జగదీష్, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు

శింగరాయకొండ : శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు బుధవారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.అనంతరం విద్యార్థినులకు హైదరాబాదుకు చెందిన దివంగత ఎం. సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కోడలు ఇందిర పరీక్ష సామగ్రి అందజేశారు. బహూకరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సుబ్బారావు పాల్గొన్నారు.

దుర్గాలక్ష్మి కిడ్స్‌వేర్ ప్రారంభం

కొండపి : కట్టావారిపాలెం గ్రామానికి చెందిన మామిళ్లపల్లి రాంబాబు కొండపిలోని మద్దులూరు రోడ్డులో దుర్గాలక్ష్మి కిడ్స్‌వేర్, లేడీస్ డ్రెసెస్ దుకాణాన్ని ఏర్పాటు చేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆ దుకాణాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, రాష్ట్ర మహిళా నాయకులు రావిపాటి సీతమ్మ, బత్తుల నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, రావెళ్ల రఘునాథబాబు, ఎన్.సుబ్బరామయ్య, బి.సోమయ్య, డి.సుబ్బారావు పాల్గొన్నారు.

వైపిపి పాలనలో అభివృద్ధి శూన్యం : బిఎన్

మద్దిపాడు : వైసిపి పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి సంతనూతలపాడు ఇన్‌ఛార్జి బిఎన్. విజయ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని వెల్లంపల్లి ఎస్‌సి కాలనీ, ముత్తరాసులవారి కాలనీ, ముస్లిం కాలనీల్లో బాబుష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, ఎంపిటిసి అద్దేపల్లి భవాని, టిడిపి గ్రామ అధ్యక్షుడు ముచ్చు సుబ్బారావు , మాజీ సర్పంచి దాట్ల వేణు రాజు, ఆడాక స్వాములు, మండవ గోపీచంద్, దేవభక్తుని ప్రసాదరావు, పసుపులేటి శ్రీనివాసరావు, పసుపులేటి వెంకటరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, టెక్కం గురుస్వామి, చల్లాపల్లి అంకమ్మరావు, చల్లాపల్లి బాబ్జి, ఆంజనేయులు, కొండలరావు గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.786/2022
O.S.NO.32/2022

వాక వెంకట రమణారెడ్డి మరియు ఇతరులు
... పిటిషనర్స్/వాదులు

Vs

సుంకర రామచంద్రారెడ్డి మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To

R7) వాకా శ్రీదేవి
భర్త మురళీమోహన్ రెడ్డి
R/o మోదేపల్లి గ్రామం, అద్దంకి మండలం,
బాపట్ల జిల్లా.

పై నెంబర్ దావాలోని పై నెంబర్ పిటిషన్ లో 7వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు అమలు జరగని కారణం చే శ్రీయుత కోర్టు వారు మీకు పేపరు ద్వారా నోటీసు చేయుటకు ఆర్డర్ వేసి ఉన్నారు. కావున పై దావాలోని పై నెంబర్ పిటిషన్ లో మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్నయెడల తే.04-04-2024 దిన ఉదయం 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట మీరు కానీ మీ తరపు అడ్వకేట్ ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై నెంబర్ దావాలోని పై నెంబర్ పిటిషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేదీ : 04-04-2024
దరిశి
తేదీ : 06-03-2024 ఇట్లు

మునగా వెంకట సాయికుమార్
B.A.,B.L.,
వాదుల తరపు అడ్వకేట్, దరిశి.
సెల్ :7013130889

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: DARSI

I.A.No: 520/ 2022
In
O.S.No: 8/2017

Between:
1)Nunna Tirumala Rao,S/o Rama Mohana Rao,R/o Bapatla,
Bapatla Town and Mandal.
2)Nunna Anjana Devi (Died)
........Petitioners/ plaintiffs.

V/s

R1) Kosuri Anasuyamma, W/o Venkateswarlu. R/o Bapatla, at present resident at Door.No: 5-678/25, L.P. Road Post office Line, Darsi Town. and Mandal, Prakasam District .
R2). Kosuri (alias) Nunne Srinivasa Rao, Alleged to be son of Rama mohana Rao, Door No: 5- 678/25, L.P. Road, Post office Line Darsi Town, and Mandal, Prakasam (Distict).
(Proposed Party) ....Respondents

ఈ నెంబరు దావాలో వాదులు 2వ రెస్పాండెంట్ ను దావాలో 2వ ప్రతివాది క్రింద పార్టీగ చేర్చమని I.A.No: 520/2022 పిటీషన్ దాఖలు చేసియున్నారు. ఈI.A.No:520/2022 లో2వ రెస్పాండెంట్‌కు నోటీసుని మిత్తం ది.26-3-2024 నకు వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం 10-30 గంటలకు స్వయముగ గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మిమ్మల్ని Expartee చేసి పరోక్షముగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 26-3-2024.

ఇమ్మడిశెట్టి బాలకృష్ణ,
పిటిషనర్ తరపు న్యాయవాది, బాపట్ల.
సెల్ :86390 81383.

రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న కలెక్టర్ రజింత్ బాషా

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియకు రాజకీయ నాయకులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా కోరారు. కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ రాజకీయ నాయకులకు ఎన్నికల ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కలిగించేందుకు బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫారం 6, ఫారం 7, ఫారం 8ను ఈ వారంతం లోపు పరిష్కరించేందుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేసామన్నారు. ఎన్నికల షెడ్యూల్ త్వరలోనే విడుదల అవుతుందన్నారు. ఆరోజు నుంచే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుం దన్నారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్న సమయంలో రాజకీయ పార్టీలు చేయాల్సిన పనులు, చేయకూడని పనులు గురించి వర్క్ షాప్‌లో వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కాకుండా రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందిం చాలన్నారు. అదేవిధంగా పోలింగ్ స్టేషన్లలో కల్పించిన సౌకర్యాలు, వికలాంగుల విషయంలో తీసుకున్న ప్రత్యేక జాగ్రత్తలు గురించి వివరించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, స్ట్రాంగ్ రూములు ఏర్పాటు గురించి వివరించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ సత్తిబాబు, వైసిపి ప్రతినిధి మాల్యాద్రి , టిడిపి ప్రతినిధి షేక్ మహమ్మద్ గౌస్ బాషా , సిపిఎం ప్రతినిధి సిహెచ్.గంగయ్య, బిజెపి ప్రతినిధి రామకష్ణ ,బిఎస్‌పి ప్రతినిధి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **AVISETTI RANI SAI BHAGYA REKHA** (Old Name), W/o. Shaik Manoj Basha, Resident of 3-897, Post Office Street, M.Nidamanur Village, Tangutur Mandal, Prakasam District, Andhra Pradesh - 523279. Have changed my name from **AVISETTI RANI SAI BHAGYA REKHA** (Old Name) **to SHAIK RAFIKA** (New Name) for all further purpose, vide affidavit was before public notary dated 05-03-2024.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PUTTUR.
LA NO 637/2023
O.S. No. 26/2017

BETWEEN
Nallappa Reddy. Suguna
...PETITIONER/PLAINTIFF.
AND
Tathi Reddy. Somasundar Reddy and others
RESPONDENTS/DEFENDANTS.

NOTICES TO RESPONDENTS NO.10

R10: C. Apurupa, W/o Chinnappa Reddy, Hindu, aged about 67 years, Housewife, D. No. 6-90, Ramannapeta Village, Vetapalem, Prakasam district, A.P., 523187,

Please take notices that, the above case was filed by the plaintiff as against you and some others for partition in the above court and the same is posted on: 12/03/2024. Hence you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.

Hg date: 12/03/2024

G. Raja Reddy, B.Com, LL.B.
P. Kumarvel, B.com, LL.B.
Advocates
Puttur.

టెండర్ ప్రకటన

ప్రకాశం జిల్లా ,పొదిలి మండలం,పొదిలి గ్రామం, పొదిలి కొండపై వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం యొక్క క్రింద తెలిపిన పనికిగాను ఐదవ తరగతి రిజిస్టర్డ్ సివిల్ కాంట్రాక్టర్ల నుండి సీల్ వేసిన టెండర్లు కోరబడుచున్నవి.సదరు పనికిగాను తేదీ 07-03-2024 ఉదయం10 గం: నుండి తేది 13-03-20204 సాయంత్రం 5 గం: వరకు దరఖాస్తులు స్వీకరించబడును. టెండర్ షెడ్యూల్ తేది 14-03-2024 ఉదయం 10 గం: నుండి అదే రోజు సాయంత్రం 5 గం: వరకు షెడ్యూల్ ఇవ్వబడును. టెండర్ దరఖాస్తు తోపాటు టెండర్ ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ గాని నగదు చెల్లించిన రసీదు గాని జత పరచవలెను. సీల్డ్ కవర్లు తేది 15-03-2024 ఉదయం10 గంటల వరకు దేవస్థానం కార్యాలయం నందు స్వీకరించబడి, అదే రోజు సాయంత్రం 4 గంటలకు శ్రీయుత జిల్లా దేవాదాయశాఖ అధికారి, ప్రకాశం జిల్లా దేవాదాయశాఖ, ఒంగోలు. వారి కార్యాలయము నందు వారిచే కానీ, వారి అనుమతి పొందిన వారిచే కాని టెండర్లు తెరువబడును

వ.నెం	పని పేరు	అంచనా విలువ	టెండర్ ధరావత్తు	టెండర్ షెడ్యూల్ ఖరీదు	పని పూర్తి చేయు కాలము
1	దేవస్తానం సాలహారం మరియు రాజగోపురంనకు రంగులు వేయుట	రూ.2,50,000/-	రూ .6250/-	రూ.500/-	ఒక నెల

ఏ కారణం చేతనైనా లేదా కారణం తెలుపకుండా టెండర్లు తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి కలదు .

ఇట్లు
ఎం.శ్రీనివాసరావు
కార్యనిర్వహణాధికారి.

కందులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలి

ప్రజాశక్తి-పుల్లలచెరువు: రైతులు తాము పండించిన కందులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి నిర్మలా దేవి తెలిపారు. బుధవారం పుల్లలచెరువు మండలంలోని గంగవరం ఆర్‌బికె పరిధిలో ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంగవరం గ్రామ వ్యవసాయ సహాయకులు కృష్ణానాయక్, ప్రొక్యూర్‌మెంట్ టీమ్ సిబ్బంది నాగేష్, మంత్రునాయక్, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బెలూన్లతో టిడిపి నిరసన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేయడాన్ని నిరసిస్తూ యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయం ఎదుట టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో నల్ల బెలూన్‌లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజానీకాన్ని మోసం చేయడమేనన్నారు. ముంపు గ్రామాల బాధితులకు పునరావాస ప్యాకేజీ చెల్లించలేదన్నారు. తీగలేరు కాలువ నిర్మాణం పూర్తి కాలేదని చెప్పారు. కాలువలపై చాలా చోట్ల బ్రిడ్జిలు కట్టాల్సి ఉందన్నారు. ఇలా ఎక్కడి పనులు అక్కడే వదిలేసి ప్రాజెక్టును పూర్తి చేసినట్లుగా ప్రారంభించి పశ్చిమ ప్రాంతంలో తిరిగి ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఇదంతా ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి

నల్ల బెలూన్‌లతో నిరసన తెలుపుతున్న టిడిపి శ్రేణులు

పునరావాస ప్యాకేజీ మంజూరు చేయడంతో పాటు ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు మంత్రునాయక్, చిట్టేల వెంగళరెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మెడబలిమి అచ్యుతరావు, వలరాజు, పాలడుగు వెంకట కోటయ్య, కె భాస్కర్, చెవుల అంజయ్య, బోడా శ్రీశైలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం గురిజేపల్లి ఎస్సీ పాలెం సమీపంలో బుధవారం ఆటో, బైక్ ఢీకొన్నాయి. సంఘటన జరిగింది. స్థానిక సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వచ్చిన వెలుగొండ ప్రాజెక్టు కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా బైక్‌ను ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తారికట్ల రమణయ్య, నాగయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్సలు చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని సిద్దవరం పంచాయతీ చేరెడ్డివారిపల్లిలో మద్యం గొలుసు దుకాణంలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న ఓ వ్యక్తి నుంచి 32 క్వార్టర్ బాటిళ్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె మాధవరావు తెలిపారు. పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేసి మద్యం అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడు ఎస్టీ కాలనీలో బుధవారం రాత్రి బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల తెలుగు మహిళా టీం ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రచారం చేశారు. పథకాలను వివరించి నియోజకవర్గ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్‌కు ఓట్లు వేసి గెలిపించి, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించాలని మహిళా కమిటీ కోరింది. కార్యక్రమంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నార్నే మాధవీలత, బెజవాడ సుశీల, శిఘాకొల్లి సుశీల, రాపూరి సుశీల తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని హాజీపురం ప్రాథమిక పాఠశాలకు హాజీపురం గ్రామ వాస్తవ్యులు కేసరి రామిరెడ్డి కుమారుడు డాక్టర్ కేసరి వెంకటేశ్వరరెడ్డి ఆర్థిక సహాయంతో స్కూల్‌కు బీరువాను మండల విద్యా శాఖ అధికారులు గుర్రం పెద్దిరాజు, రమణయ్యలకు అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి డాక్టర్ కేసరి వెంకటేశ్వరరెడ్డి సహృదయం కలిగిన దాతలు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమని, ప్రభుత్వ పరంగానే కాకుండా సేవాగుణం కలిగిన దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల విద్యాశాఖ అధికారి దేవిరెడ్డి రామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని దేవిరెడ్డి రామలక్ష్మమ్మ, ఉపాధ్యాయులు మురళీధర్, డాక్టర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళల హాకీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు

హాకీ ప్రకాశం అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళల హాకీ జట్టు ఎంపికలు మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగాయి. ఈ ఎంపికకు జిల్లా నలుమూలల నుంచి 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభగల క్రీడాకారులను జిల్లా హాకీ జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన హాకీ జట్టు ఈ నెల 8, 9, 10 తేదీలలో మైనంపాడులో జరిగే రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని కార్యదర్శి ఏ సుందరరామిరెడ్డి తెలిపారు. జిల్లా జట్టు ఎంపికలను

మహిళల హాజీ జట్టు

అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ టి రవికుమార్, సభ్యులు పి రవి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కే వనజ, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గొడుగు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌అండ్‌బి' తీరుపై సభ్యుల మండిపాటు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

కనిగిరి నుంచి వేములపాడు వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సి వస్తోందని ఎంపీటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి ఆర్‌అండ్‌బి అధికారులు తీరుపై మండిపడ్డారు. మండల సర్వసభ సమావేశం మండల అధ్యక్షురాలు గాయం సావిత్రి అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మార్కెట్ యార్డు చైర్మన్ చింతగుంట్ల సాల్మన్‌రాజ్ హాజరయ్యారు. సభకు హాజరైన పలువురు ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ కనిగిరి నుంచి వేములపాడు రోడ్డు అధ్వానంగా ఉందని అన్నారు. తారు రోడ్డు వేయకపోయినా కనీసం గుంతలైనా పూడ్చండి మహాప్రభో అని వేడుకొన్నారు. ఎంపిపి గాయం సావిత్రి మాట్లాడుతూ ఆర్‌అండ్‌బి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కూడా చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించాలని ఆయా శాఖ సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో కే లలిత, పరిపాలన అధికారి కృష్ణారావు, ఇవోఆర్‌డి షరీఫ్, ఎంపిటిసి నారాయణస్వామి, వైస్ ఎంపీపీలు కొదమల్ల బెంజిమెన్, రుద్రపాటి శోభ, సర్పంచులు భవనం కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కత్తి రాజారావు, సచివాలయాల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వెలుగు ఏపీఎం నారాయణరావు, వ్యవసాయ అధికారి గోపికృష్ణ, హౌసింగ్ ఏఈ కొండయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి శ్రీకాంత్, పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల వేషధారణలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని వీరభద్రాపురం జడ్పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మంత్రునాయక్ అధ్యక్షతన బుధవారం వార్షికోత్సవం ఉత్సాహ భరితంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ పరీక్షలంటే భయం లేకుండా చదివిన విషయాలన్నీ బాగా గుర్తుకు తెచ్చుకోవాలని తెలిపారు. తోటి విద్యార్థులతో క్రమశిక్షణ, స్నేహ పూర్వక వాతావరణం కలిగి ఉండేలా చూసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటించాలన్నారు. ఒక క్రమ బద్ధమైన టైం టేబుల్ ఏర్పాటు చేసుకొని చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని చెప్పారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిచే ఆణిముత్యాలు బహుమతులు సాధించాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో–2 మల్లు నాయక్, ప్రధానోపాధ్యాయులు పిచ్చిరావు, బాలు నాయక్, హేమ్లా నాయక్, సత్యనారాయణ, ఖాసిం, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్, శ్రీదేవి, లక్ష్మిదేవి, కృష్ణమూర్తి నాయక్, మంత్రునాయక్, దేవ ప్రసాద్, పోతురాజు, మల్లికార్జున, రాంబాబు నాయక్, జోజప్ప, శంకర్, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ దండా బాదర్‌రెడ్డి, సిఆర్‌పిలు కోటి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సిఎస్ పురంరూరల్ : మండలంలోని నలజనంపాడు గ్రామానికి సమీపంలో వున్న కూడలి సంగమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమాయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి సుసరి రామకృష్ణశర్మ కూడలి సంగమేశ్వరుడికి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పొగాకు కిలో ధర రూ.229

సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి బుధవారం చీమకుర్తి గ్రామ రైతులు వేలం కేంద్రానికి 375 పొగాకు బేళ్లను తీసుకొచ్చారు. వాటిలో 341 బేళు కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 34 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.230 పలుకగా అత్యల్ప ధర రూ.205 పలికింది. సరాసరి కిలో ధర రూ.229.62 పలికింది. వేలంలో 20 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

ఆదరించండి.. అండగా ఉంటాం : మంజుభార్గవి

ప్రజాశక్తి-కనిగిరి

ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ అభ్యర్థి దద్దాల సతీమణి మంజుభార్గవి

కనిగిరి పట్టణంలో వైసీపీ అభ్యర్థి ఇంటింటి ప్రచారంలో భాగంగా 18వ వార్డులో వైసిపి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి గడపగడపకు తిరుగు తూ వైసిపి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ నేరుగా సంక్షేమ ఫలాలను వారి ఖాతాలోనే జమ చేస్తూ మహిళలను లక్ష అధికారులను చేయాలన్న దృఢ సంకల్పంతో జగనన్న పని చేశారని అన్నారు. ఇలాంటి సంక్షేమ పరిపాలన మనమందరం తీసుకొచ్చే విధంగా సహకరించాలని కోరారు. కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ విజయానికి సహకరించాలని కోరారు. 125 సార్లు బటన్ నొక్కారని సంక్షేమ పాలన కొనసాగాలంటే ప్రజలు కేవలం రెండు బటన్లు నొక్కాలని ఆమె కోరారు. కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్ కు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మాజీ ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్ దేవకి రాజీవ్, నాయకులు పిచ్చిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి పసుపులేటి పద్మ, కనమర్లపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ, పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఇఒ ఎస్‌కె డాంగే షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. 10వ తరగతి తర్వాత ఐఐటి కోర్సులు చేసినట్లయితే ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ–2 నరసింహారావు, స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుజాత, రేగడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, పాఠశాల పిఎంసి చైర్మన్ కడెం ఆంజనేయులు, పాఠశాల సముదాయ కార్యదర్శి పోలు శ్రీనివాసరెడ్డి, హిందూ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కృపారావు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆహూతులను అలరించాయి. తొలుత సరస్వతి పూజ నిర్వహించారు.

పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

కనిగిరి : స్థానిక పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోలు బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పొగాకు వేలం కేంద్రం అధికారులను, రైతులను ఏపీ రైతు సంఘం నాయకులు పిల్లి తిప్పారెడ్డి కలిసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సహకరించని కారణంగా 50 శాతం పైగా నాణ్యత లేని పొగాకు వచ్చిందని, దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభం తొలి రోజున కిలో పొగాకు 230 రూపాయలు ధర లభించిందని, ఇది రైతులకు ఇబ్బందికరమని అన్నారు. సగటున కిలో పొగాకు ధర రూ.250 అయితే రైతులకు గిట్టుబాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పొందూరు రవీంద్ర, ఆరికట్ల బ్రహ్మయ్య, బాలు కోటేశ్వరరావు, మాలకొండయ్య, ఎం వెంకటరెడ్డి, కుందురు రమణారెడ్డి పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సమావేశం

అధికారులను నిలదీస్తున్న కో ఆప్షన్ సభ్యులు సలీం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ డివి లలిత కుమారి అధ్యక్షతన గురువారం వాడివేడిగా జరిగింది. ప్రతిపక్ష ఎంపీటీసీలు ఏ ఒక్కరు ఏ అంశాలపై ప్రస్తావించే దాఖలాలు లేవు. ఎప్పుడు సమావేశం జరిగిన అధికార పార్టీలో ఉన్న ఎంపీటీసీలే వివిధ రకాల సమస్యలను లేవనెత్తుతూ అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఉంటారు. దీనిలో భాగంగా బుధవారం జరిగిన సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం వివిధ అంశాలు ప్రస్తావించారు. పాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండానే ఎంపీపీ, ఎంపీడీఓ అభివృద్ధి పనులకు నిధులు వెచ్చిస్తూ వాటిని స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులను ఎలాంటి బోర్డు తీర్మానం లేకుండా రూ.14 లక్షలతో రంగుల పేరుతో దోచకున్నారని ఆరోపించారు. సమావేశం ఏర్పాటు చేసే సమయంలో ముందుగా సభ్యులకు అందజేసే ఎజెండా కాపీలో ఒకటి, రెండు అంశాలు మాత్రమే ఉంటున్నాయని, తదనంతరం సమావేశం పూర్తికాగానే దానిలో మరో 10నుండి 15అంశాలను తీర్మానం చేసినట్లుగా రాసుకుని సభ్యుల ఆమోదం లేకుండానే పనులు చేసుకుంటున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా ఎంపీపీ స్వగ్రామమైన పెదపులివర్రు గ్రామానికి రూ.30లక్షలు వెచ్చించారని అన్నారు. వీటిపై సంబంధిత అధికారులు జవాబు చెప్పాలని పట్టుబట్టారు. దీంతో స్పందించిన ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి నాగార్జున ఆదేశాల మేరకు కార్యాలయానికి రంగులు వేసి అభివృద్ధి చేపట్టామని తెలిపారు. పెదపులివర్రు గ్రామంలో కూడా ఆయన దేశాల మేరకే అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అయితే మంత్రి చెప్పినట్లుగానే చేసుకోండి. సభ్యులతో పనేముందని, మండల పరిషత్ బోర్డు రద్దు చేసుకుని ఆయన చెప్పినట్లే నడవండి అంటూ సలీంతో పాటు మరికొందరు సభ్యులు ఆగ్రహ వ్యక్తం చేశారు. మంత్రి చెప్పినప్పటికీ సభ్యులకు తెలియపరచాల్సిన బాధ్యత లేదాని ప్రశ్నించారు. పల్లికోన ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు మాట్లాడుతూ తమ గ్రామంలో మండల పరిషత్తు ద్వారా రెండు పంపులు ఏర్పాటు చేయాలని గతంలో కోరగా నిధులు లేవని ఒక పంపు మాత్రమే ఏర్పాటు చేపిస్తామని చెప్పిన అధికారులు, ఎంపీపీ ఎవరికి తెలియకుండా రూ.14లక్షలు కార్యాలయానికి ఏ విధంగా ఖర్చు చేశారని ప్రశ్నించారు. దీంతో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎంపీపీ, ఎంపీడీఓ సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించి వెళ్ళిపోయారు. దీంతో సమావేశం రసా బసగా సాగింది. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్య శాస్త్రి, మల్లులు ఉషారాణి, ఏఓ జలజ, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హనిమిరెడ్డి

వైసిపి నాయకులతో సమావేశం

ప్రజాశక్తి - సంతమాగులూరు

తాను డబల్ గేమ్ ఆడే నాయకులను నమ్మే ప్రసక్తే లేదని వైసిపి ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి అన్నారు. మండలంలోని పుట్టావారిపాలెం అడ్డ రోడ్డు సమీపంలో వైసిపి కార్యాలయంలో బుధవారం జరిగిన బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. ఈనెల 10న మేదరమెట్ల వద్ద జరిగే సిఎం సిద్ధం సభకు ప్రజలు, కార్యకర్తలను సిద్ధం చేయాలని కోరారు. ప్రతి మండలానికి 200బస్సులు ఏర్పాటు చేశామన్నారు. నాయకులు ఎవరైనా సరే రెండు పడవలపై ప్రయాణం చేస్తే తాను దూరంగా ఉంచుతానని హెచ్చరించారు. వైసిపి గెలుపుకు కష్టపడే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. త్వరలోనే అద్దంకి నియోజకవర్గంలో కరణం బలరామకృష్ణమూర్తి పర్యటించి తన గెలుపుకు సహాయ, సహకారాలు అందజేస్తారని తెలిపారు.

పల్లవసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

పరీక్షా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని కొత్తపాలెంలో మహాత్మా జ్యోతిరావు బాపులే బాలికల గురుకుల పాఠశాల నందు ఉమ్మడి గుంటూరు జిల్లా పల్లవసేన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థినిలకు పరీక్షలు రాసేందుకు అవసరమైన ఫ్యాడ్లు, పెన్నులు, స్కేల్స్, జామెంట్రీ బాక్సులు కిట్లు విషెస్ చెప్పి బుధవారం అందించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 2022-23 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులను అందించారు. భవిష్యత్తులో జిల్లాలోనే ఉత్తమ మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థినిలు మరింత ఉన్నతంగా అభ్యసించి ఉన్నత స్థానాలకు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఈఊరు గణేష్, ఎంపీపీ మండల నాయకులు మోపిదేవి విజయనిర్మల, వెంకట హరినాథ్ బాబు, వన్నెకుల కార్పొరేషన్ డైరెక్టర్ చెన్ను లక్ష్మణరావు, గుంటూరు జిల్లా పల్లవసేన సంక్షేమ సంఘం అధ్యక్షులు మోపిదేవి నాగరాజు, గుంటూరు డీడీసీ బ్యాంకు చైర్మన్ భాగ్యలక్ష్మి మధన్, కొత్తపాలెం సర్పంచ్ కె రవి, ఎంపీటీసీలు చెక్క గోపాలకృష్ణ, లంకె వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ రామాని కోటేశ్వరావు, పలువురు గ్రామ పెద్దలు, పల్లవసేన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని అడుసుమల్లి పంట కుంటలు, చిన్ననందిపాడు కాలువ పనులను డ్యామా పిడి డాక్టర్ బి అర్జునరావు బుధవారం తనిఖీ చేశారు. ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులను సమీక్షించారు. అన్ని గ్రామాల్లో 100మంది వచ్చేలా పని ప్రతిపాదించాలని అన్నారు. గ్రామాల్లో పనుల అంచనాలు వేయాలని చెప్పారు. పూర్తయిన పనులను నమోదు చేయాలని అన్నారు. గ్రామాల్లో పనులు గుర్తించాలని ఆదేశించారు. 100రోజులు ప్రతి కుటుంబానికి పని కల్పించాలని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టిలకు తొలుత పని కల్పించాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలని సూచించారు. ప్రథక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. మస్టర్లు జాగ్రత్తగా వేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, ఎపిఒ, ఇసి, టిఎఎస్, ఎఫ్ఎఎస్, ఎపిడి ఎస్ రాజేష్, ఎపిఒ బుల్లయ్య పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 42మందికి ఉద్యోగాలు

జాబ్ మేళాలో ఎంప్లాయిమెంట్ అధికారి విష్ణుమూర్తి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

అర్హత కలిగి ఉద్యోగాలు లేని వారి కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ కల్పన కల్పిస్తున్నామని ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి విష్ణుమూర్తి తెలిపారు. మండలంలోని గూడవల్లి టీఆర్ఎస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల్లో జాబ్ మేళా బుధవారం నిర్వహించారు. యంగ్ ప్రొఫెషనల్ హారిక సౌగంది, డిఎన్‌డిఓ ఈ తమ్మాజీరావు, డిస్టిక్ కన్వీనర్, నిజాంపట్నం ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, టిఆర్సి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రావి రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళకు 95మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 42మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎన్ఎస్ఎల్ టెక్స్ టైల్స్, కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్, ఫక్స్ టెక్స్ సొల్యూషన్స్, హేటేరో డ్రగ్స్, ఆదిత్య బిర్లా క్యాపిటల్స్, వెల్ జాన్ డెనీసాన్ లిమిటెడ్, ప్రిన్స్‌టన్ సాఫ్టేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో అధికారులు అభ్యర్థులకు సూచనలు చేశారు.

వైసిపి ఇన్‌ఛార్జి బాలాజీకి సత్కారం

యడం బాలాజీని సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు గ్రామంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి యడం బాలాజీని ఘనంగా సత్కరించారు. జాతీయ నాయకుల విగ్రహాలకు నివాళి అర్పించిన అనంతరం సభ నిర్వహించారు. కార్యక్రమంలో నూతలపాడు సర్పంచి కాకర్లమూడి చిన్నయ్య, వైసిపి మండల కన్వీనర్ కటారి అప్పారావు, మాజీ ఎఎంసీ చైర్మన్ పోలూరు శివారెడ్డి, ఉప సర్పంచ్ బ్రహ్మారెడ్డి, పోలేరమ్మ ఆలయ అధ్యక్షులు ప్రభాకరరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

దాత సహకారంతో చిల్లచెట్లు తొలగింపు

రోడ్డు వెంబడి చెట్లను ప్రొక్లయిన్‌తో తొలగింపు

ప్రజాశక్తి - పర్చూరు

రోడ్డుకు అడ్డంగా ఉన్న చిల్ల చెట్లను గ్రామానికి చెందిన ధూళిపల్లి వెంకటస్వామి సహకారంతో బుధవారం తొలగించారు. జాగర్లమూడి నుండి పర్చూరు వెళ్ళే రహదారిలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లు రోడ్డుని కమ్మేసాయి. దింతో ఆ దారిలో ఇటీవల జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. దింతో జాగర్లమూడి గ్రామానికి చెందిన దాత జాగర్లమూడి వెంకటస్వామి రూ.40వేలతో ప్రొక్లయిన్ తెప్పించి చిల్ల చెట్లను తొలగించారు. అతని ఉదారస్వభావాన్ని గ్రామస్తులు అభినందించారు.

వేడుకల్లో కరణం వెంకటేష్ బాబు

చిన్నారిని దీవిస్తునన కరణం వెంకటేష్

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పాపాయిపాలెం గ్రామంలో గడ్డం వెంకట్రావు కుమార్తె సుహాసిని పుష్పాలంకరణ వేడుకలకు వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పులి శ్రీనివాసరావు, పులి హరికృష్ణ పాల్గొన్నారు.

పత్రాలు అందజేస్తున్న హనిమిరెడ్డి

రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

ప్రజాశక్తి - సంతమాగులూరు

ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చేందుకు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని వైసీపీ ఇన్‌చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశం హాలులో నవరత్నాలు, పేదలందరికీ ఇండ్ల పథకంలో భాగంగా 456మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గెలిచిన తర్వాత పేదలందరినీ గుర్తించి మరిన్ని ఇండ్ల పట్టాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. పేదల పక్షాన సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. లబ్ధిదారులందరూ ఆయనకు కానుకగా రానున్న ఎన్నికల్లో వైసిపిని తిరిగి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దారు టీ ప్రశాంతి, ఎంపీడీఓ కాశయ్య, నాయకులు బొల్లినేని రామకృష్ణ, ఓరుగంటి కోటిరెడ్డి, బండి వెంకటరెడ్డి, కారసాని కోటిరెడ్డి, నాగబోతు రామాంజనేయులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న న్యాయవాదులు

న్యాయవాది యార్లగడ్డకు సత్కారం

ప్రజాశక్తి - పర్చూరు

న్యాయవాద వృత్తి 40ఏళ్లు పూర్తయిన సందర్భంగా యార్లగడ్డ వెంకటేశ్వరరావు బార్ అసోసియేషన్‌కు రూ.40వేల విరాళం అందజేశారు. బార్ అసోసియేషన్ సమావేశంలో నగదును అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా నరేంద్ర కుమార్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లా నరేంద్ర కుమార్, రావి శ్రీనివాసరావు, న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. న్యావాద వృత్తికి గౌరవం తెచ్చేవిధంగా ఆయన చేసిన సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో న్యాయవాదులు రావి సత్యనారాయణ, చాగంటి సుబ్బారావు, పోతిన సురేంద్ర, రావి రమేష్ బాబు, మేకల రవీంద్రనాథరెడ్డి, వీరాంజనేయులు, కట్టా సాల్మన్, తులసి రాజేష్, దగ్గుబాటి రాఘవయ్య చౌదరి, వెంగళశెట్టి తిరుమల రావు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 7 మార్చి 2024

బీసీ డిక్లరేషన్ హర్షణీయం: డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీ ప్రజానీకంలో కోటి ఆశలు నింపడం హర్షణీయమని కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్లో బుధవారం బిసి శ్రేణులు చంద్రబాబు ఫేస్ మాస్క్‌లు పట్టుకుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేయడంతోపాటు పెన్షన్‌ను నెలకు రూ.4 వేలకు పెంచే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. జగన్ పాలనలో 300 మందికి పైగా బీసీలు క్రూరంగా హత్యకు గురయ్యారని, బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుంచి రక్షణ కోసం 'ప్రత్యేక రక్షణ చట్టం' తీసుకొస్తామని అన్నారు. సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి హక్కులు కాపాడుతామని అన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందని, అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ను వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి, 16,800 పదవులు దూరం చేశారని, అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని అన్నారు. చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి టౌన్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, కనిగిరి పట్టణ టిడిపి అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్, ఈదర రవికుమార్, ఆర్‌వి నారాయణ, వివిఆర్ మనోహర్‌రావు, తమ్మినేని వెంకట్‌రెడ్డి, చిలకపాటి లక్ష్మయ్య, శివ కాశయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: డాక్టర్ ఉగ్ర

సిఎస్ పురం: రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. వైసీపీ పని అయిపోయిందని, అనేక మంది ఇప్పటికే టిడిపిలోకి వలసలు వస్తున్నారని అన్నారు. మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన 31 కుటుంబాల వారు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తోడేటి పెద్దఅల్లూరయ్య ఆధ్వర్యంలో కనిగిరి అమరావతి గ్రౌండ్‌లో వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన యనమల తిరుపతయ్య, చింతలపూడి వెంకటయ్య, మాజీ సర్పంచ్ డేగల జానకి రాములు, విట్టపు నాగేంద్ర, వంకాయల చిన్నతిరుపతయ్య, యనమల రఘు, మూడమంచు తిరుపతయ్య, నేదురుపల్లి రోశయ్య, గండి తిరుమలయ్య, గండిపోగు బాలశౌరి, దండబోయిన తిరుపతయ్య, చింతలపూడి వెంకటరమణ, కోన శ్రీను, మూడమంచు నడిపితిరుపాలుతో కలిపి మొత్తం 31 కుటుంబాల వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చినమాలకొండయ్య, చిన్నపనాయనపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు దేశముకుల నారాయణ, తోడేటి గోపి, జక్క నరసింహారావు, జి వెంకటరామరాజు, దాసరి మల్లికార్జున, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ ఖాదర్‌వలి, చిట్టిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో దామచర్ల జనార్దనరావు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరానికి చెందిన వైసిపి నాయకులు మిరియాల కృష్ణమూర్తి, తాతా రాజా, రేవూరి బాలాజీ, మట్టా సుధాకర్, గుర్రం శివ ప్రసాద్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు ఆధ్వర్యంలో బుధవారం పార్టీలో చేరారు. దామచర్ల జనార్ధనరావు వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొల్లిపల్లి సురేష్, కొప్పురావూరి సురేష్, పల్లపోతు వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి భాస్కర్, టి రవితేజ, ఆర్యవైశ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరిలో..

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గంలో టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. బుధవారం సిఎస్ పురం మండలం చెన్నపునాయినిపల్లికి చెందిన 31 కుటుంబాలు, హనుమంతునిపాడు మండలం వేములపాడుకు చెందిన 7 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. స్థానిక అమరావతి గ్రౌండ్లో ఆయా మండలాల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో చేరారు. పార్టీ కండువాలను కప్పి డాక్టర్ ఉగ్ర సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయ మండలాల టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో ఉగ్ర నరసింహారెడ్డి

హనుమంతునిపాడులో..

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం వేములపాడుకు చెందిన 7 కుటుంబాల వారు మండల టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఉగ్ర నరసింహారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారని, సామాన్య ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగౌడ్, మల్లెల తిరుపతయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కోతుల సుబ్బారావు, మాసిపోగు ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసులతో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

ఇజ్రాయిల్ మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

త్రిపురాంతకం మండలంలోని కేశినేనిపల్లి వద్ద రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కాన్వాయ్ ఢీకొని బుధవారం తెల్లవారుజామున రాజుపాలెం గ్రామానికి చెందిన ఇజ్రాయిల్(19) మృతి చెందిన వార్త తెలుసుకొని యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టం నిమిత్తం తీసుకొచ్చిన ఇజ్రాయిల్ భౌతిక కాయాన్ని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సందర్శించారు. వైద్యులు, పోలీసులతో ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎరిక్షన్ బాబు ఇజ్రాయిల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రమాద ఘటనపై విచారణ జరిపి బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు మంత్రు నాయక్, చిట్టేల వెంగళరెడ్డి, కంచర్ల సత్యనారాయణగౌడ్, మెడబలిమి అచ్యుతరావు, వలరాజు, పాలడుగు వెంకట కోటయ్య, కె భాస్కర్, చెవుల అంజయ్య, బోడా శ్రీశైలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆ ఇద్దరిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

సిఎం జగన్‌కు మాజీ మంత్రి బాలినేని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

మాజీ మంత్రి బాలినేని శ్రీనివారెడ్డి అనుచరులు భవనం శ్రీనివాసరెడ్డి, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డిలను ఇటీవల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. వారిద్దరూ సస్పెండ్‌కు గురైనా వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా బుధవారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వెలిగొండ పర్యటనలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఆ ఇద్దరిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. పార్టీకి వారి సేవలు అవసరమని సూచించారు. సిఎం జగన్ ఈ విషయంపై స్పందించారు. ఆ ఇద్దరి సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిని పార్టీ కేంద్ర కార్యాలయానికి లేఖ పంపాలని జగన్ ఆదేశించారు.

సిఎంకు మాజీ మంత్రి బాలినేని వినతి

బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం వీడకపోతే ముట్టడి

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి పట్టణ పరిధిలోని స్టేట్‌బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం వీడి రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పిల్లి తిప్పారెడ్డి కోరారు. కనిగిరి మండలం చాకిరాల సొసైటీ పరిధిలోని 300 రైతులు రూ.1.60 కోట్లు రుణాలు పొందారన్నారు. బ్యాంకు అధికారుల సూచన మేరకు 1.55 కోట్లు వన్ టైం సెటిల్మెంట్ కింద తిరిగి చెల్లించారన్నారు. చెల్లించని వారిని పట్టించుకోకుండా చెల్లించిన వారి ఖాతాలు వినియోగించుకునే అవకాశం లేకుండా లాక్ పెట్టారన్నారు. బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం వీడి వన్ టైం సెటిల్మెంట్ కింద రుణాలు చెల్లించిన రైతుల ఖాతాలకు లాకులు తొలగించాలని కోరారు. చాకిరాల సొసైటీ పెయిడ్ సెక్రెటరీ విధి నిర్వహణలో అలసత్వం వహిస్తున్నాడని దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, అధికారులు చొరవ చూపకపోతే బ్యాంకును ముట్టడిస్తామని హెచ్చరించారు.

సీఎంను కలిసిన బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-దర్శి

జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేయడానికి బుధవారంమ దోర్నాల వచ్చిన సందర్భంగా ఆయనను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

జగన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న వెంకాయమ్మ

బీసీలు టీడీపీకి వెన్నెముక

ప్రజాశక్తి-దర్శి

బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని, బీసీలకు చంద్రబాబునాయుడు, పవన్ ప్రకటించిన డిక్లరేషన్ ఆమోదయోగ్యంగా ఉందని, బీసీసెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ బీసీలు టీడీపీకి వెన్నుముకగా నిలిచారని, టీడీపీలో హయాంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నెమిలయ్య, తలారి కోటయ్య, కల్లూరి సుబ్బు, మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, కాళ్ల వెంకటేశ్వర్లు, కాట్రాజు నాగరాజు, శివప్రసాద్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణానికి చెందిన అరుణోదయ ఐఐటీ ఫౌండేషన్ స్కూల్, శర్వాణి విద్యానికేతన్ సంస్థల ఆధ్వర్యంలో స్థానిక సీతారామ కల్యాణ మండపంలో 28వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జి చంద్రశేఖరరావు, మండల విద్యాశాఖాధికారి కావడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ అరుణోదయ పాఠశాల అంటే క్రమశిక్షణకు మారుపేరు అని, అరుణోదయ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయిలో వున్నారని అన్నారు. మండల విద్యాశాఖాధికారి కావడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, అప్పుడే విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి తాము అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గురుప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఎంపిపి అమూల్యను సన్మానిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మహిళలు రాణించాలి: ఎంపీపీ

ప్రజాశక్తి-కొమరోలు: మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, ఆదర్శంగా నిలుస్తూ కుటుంబాలకే వెన్నుదన్నుగా ఉంటున్నారని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ఎంపీపీ కామూరి అమూల్యకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వసంత, అంగన్‌వాడీ కార్యకర్తలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ లేనిదే సమాజ మనుగడ లేదన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు నిర్వహించిన ఆటల పోటీలను ఎంపీపీ అమూల్య ప్రారంభించారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న యడం బాలాజీ

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పోలూరు, తనుబొద్దివారిపాలెం గ్రామాల్లో పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి యడం బాలాజీ బుధవారం పర్యటించారు. గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజి క్లినిక్ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అవసరమైన ప్రభుత్వ భవనాలు నిర్మించి పాలనను ప్రజల వద్దకు తేవడమే సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉదేశమని అన్నారు. అర్హులైన జగనన్న కాలనీల లబ్దిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం, తహశీల్దారు నాగరాజు, సర్పంచులు వెంకటప్పయ్య, అన్నపూర్ణమ్మ, వీరారెడ్డి, బసివిరెడ్డి, దొడ్డా రవి, బాలకృష్ణ, చిలుకూరి కృష్ణయ్య, విఆర్‌ఒ వలి పాల్గొన్నారు.

సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - చీరాల

పేరాల స్టార్ స్టూడియో ఎదురుగా ఉన్న టివివి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి జెడీ శీలం మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో రెండు రిజర్వ్ స్థానాలు ఉన్నట్లు తెలిపారు. ఈపాటికే సీటు కావాలని చాలా మంది దరఖాస్తులు సమర్పించి ఉన్నారని తెలిపారు. వారిలో తాను కూడా ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇస్తే వారి విజయానికి కృషి చేయాలని కోరారు. ఇందులో భాగంగా బూత్ స్థాయి కమిటీలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. క్రిందస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసుకుంటూ రావాలని అన్నారు. ఆ దిశగా ప్రతిఒక్కరూ ప్రయత్నం చేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సయ్యద్ అలీం బాబు, కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా ఛైర్మన్ అంబటి పుష్పరాజ్, నీలం శామ్యూల్ మోజెస్, కర్రెద్దుల సురేష్, యర్రాకుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్నికల శంఖారావం మోగించిన మాజీ మంత్రి ఆనందబాబు

వైసిపి అరాచకాలు వివరించాలి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని చిలుమూరు గ్రామంలో శ్రీ ఉభయ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నుండి ఎన్నికల శంఖారావంను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గడిచిన ఐదేళ్లలో వైసిపి చేసిన అరాచకాలను ప్రజలకు వివరించాలని కోరారు. టిడిపి అధికారానికి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. రానున్న నెలరోజులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, వేమూరు ఎఎంసి మాజీ సభ్యులు జొన్నలగడ్డ విజయ్ బాబు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో మేధస్సుకు పదును

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని, విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని డిఎస్‌పి బేతపూడి ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల్లో బుధవారం ఏర్పాటు చేసిన మెగా వైజ్ఞానిక ప్రదర్శన (ఎగ్జిబిషన్)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ల ఏర్పాటు వలన విద్యార్థినీ, విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీస్తాయని అన్నారు. సమాజాభివృద్ధికి తోడ్పడే భావి భారత పౌరులను తయారు చేసేందుకు ఉపయోగ పడతాయని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోనులను చెడు అలవాట్లకు కాకుండా మంచిగా ఉపయోగించుకుంటే ఎంతో పరిజ్ఞానాన్ని పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ శేషగిరిరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, డైరెక్టర్స్ మేజర్ డాక్టర్ తోట రోశయ్య, టి భూపేంద్ర, ఎం బ్రహ్మయ్య, గోరంట్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్ షేక్ కరిముల్లా మాట్లాడారు. పట్టణంలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎగ్జిబిషన్‌ను తిలకించారు. విద్యార్థులను, ప్రాజెక్టులను తయారు చేయించిన ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు రూపొందించిన రోబోటిక్స్, ఆల్కహాల్ డిటెక్టర్, సెలైన్ ఇండికేటర్, బ్లడ్ పర్సెంటేజ్, జంక్ ఫుడ్ అవేర్నెస్, గ్యాస్ లీకేజీ అలారమ్, రైన్ సెన్సింగ్ హార్వెస్టింగ్ క్రోప్ ప్రొటెక్టర్, వర్కింగ్ విత్ గూగుల్ అసిస్టెంట్, చంద్రయాన్–3 వర్కింగ్ మోడల్, బ్లైండ్ స్టిక్ మొదలైన ప్రాజెక్టులు ఆకట్టుకున్నారు.

సైన్స్ ప్రదర్శనను పరిశీలిస్తున్న డిఎస్‌పి ప్రసాద్

రాళ్లబండి లక్ష్మి పావనికి బహుమతి

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఫార్మసీ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్న రాళ్లబండి లక్ష్మి పావని అనే విద్యార్థినికి ఇటీవల నర్సరావుపేట చెన్నుపాటి ఇండో అమెరికన్ ఫార్మసీ కాలేజీలో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో మూడో బహుమతి పొందినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల్లో బుధవారం ఏర్పటు చేసిన అభినందన సభలో విద్యార్థిని లక్ష్మీ పావనీని కళాశాల ఫౌండర్ చైర్మన్ వనమా వెంకటేశ్వరరావు షాలువాతో సన్మానించి మెమెంటో అందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి నాగేశ్వరరావు మాట్లాడుతూ నర్సరావుపేట చెన్నుపాటి ఇండో అమెరికన్ ఫార్మసీ కాలేజీలో జరిగిన 'రీసెంట్ అడ్వాన్సస్ అండ్ ఇన్నోవేషన్స్ ఇన్ డ్రగ్ డిస్కవరీ టు డ్రగ్ ప్రోడక్ట్ డెవలప్మెంట్ స్టేజెస్' అనే అంశంపై నేషనల్ కాన్ఫరెన్స్‌లో బి ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న ఆర్ లక్ష్మీ పావని "కంట్రోల్ యువర్ డయాబెటిస్" అనే అంశంపై ఓరల్ ప్రజెంటేషన్ చేసినందుకుగాను తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

విద్యార్థినిని సత్కరిస్తున్న వనమా వెంకటేశ్వరరావు

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - వేటపాలెం

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం స్థానిక రోటరీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఏసీడీపీఓ సుచరిత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నట్లు చెప్పారు. అభివృద్ధి చెందితేనే స్వాతంత్ర్యం వచ్చినట్లు అవుతుందని అన్నారు. మహిళలు పేదరికంలో ఉన్న మహిళలకు చేయూత అందించాలని అన్నారు. చీరాల ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ ఐ సుభాషిణి మాట్లాడుతూ మహిళలు సంఘటితంగా ఉండి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని అన్నారు. మహిళలకు ఎక్కడ గౌరవం లభిస్తుందో ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వేటపాలెం, పందల్లపల్లి, దేశాయిపేట, కొత్తపేట సెక్టార్లకు చెందిన అంగన్‌వాడి కార్యకర్తలు 90మందికి మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను చీరాల ప్రేమ ఆస్పటల్ అధినేత డాక్టర్ ఐ బాబురావు సతీమణి సుభాషిణి అందజేశారు. రోటరీ అధ్యక్షుడు బట్ట మోహనరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఎవి సురేష్, ప్రత్తి వెంకట సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సజ్జ పుష్పవల్లి, సజ్జ లీలావతి, శేషమ్మ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ సభలో ఐ సుభాషిణి

పేదలకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి -రేపల్లె

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ రికార్డు స్థాయిలో జరుగుతోందనీ కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 2, 3వార్డుల్లో జగనన్న కాలనీ నివేశ స్థలాలకు సంబంధించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. మహిళలు, పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అక్క, చెల్లెమ్మల ఆర్థిక సాధికారత పెరిగి, ఆర్థిక అంతరాలను తొలగించ బడాయని అన్నారు. గతంలో ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. జగనన్న ఎన్నికల హామీలో భాగంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రాజకీయాలకు కతీతంగా నివేశిన స్థలాలు అందజేశారని చెప్పారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి అవసరమైన వనరులను సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. పేదలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న సిఎంను మరోసారి గెలిపించుకునేందుకు ప్రజలు అండగా ఉండాలని కోరారు.

రిజిస్ట్రేషన్ పత్రాలు ఇస్తున్న కౌన్సిలర్ చదలవాడ

గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్‌ఎ రఘుపతి

గాంధీ చౌక్‌గా నామకరణం

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక గడియార స్తంబం సెంటర్‌ను గాంధీ చౌక్‌గా నామకరణం చేస్తున్నట్లు ఎంఎల్‌ఎ కోన రఘుపతి ప్రకటించారు. స్థానిక గడియార స్తంభం వద్ద ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆయన బుధవారం ఆవిష్కరించారు. జిబిసి రోడ్డు విస్తరణలో భాగంగా డివైడర్ల తొలగింపుతో అంబేద్కర్ సర్కిల్ వద్ద డివైడర్ మధ్యలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆర్యవైశ్య సంఘం ఆర్థిక సహకారంతో గడియార స్తంభం వద్ద ఏర్పాటు చేశారు. గడియార స్తంభంగా పిలుచుకునే ఆ సెంటర్‌కు గాంధీ చౌక్‌గా నూతనంగా నామకరణం చేశారు. కార్యక్రమంలో తూనుగుంట్ల శ్రీనివాసరావు, కొత్తమాసు సత్యనారాయణ, బూర్లె అనిల్, కోళ్లపూడి సురేష్, కోళ్లపూడి ఉపేంద్ర గుప్తా, నాలం నరేష్, పల్లపోతు దిలీప్, యారం మణి, ఇమ్మడిశెట్టి రాము, బుర్రంశెట్టి సుజిత్, శ్రీను, ఎండూరి రమేష్, పారేపల్లి చంద్, పుల్లయ్య గుప్తా, కోళ్లపూడి బుల్లిబాబు, నాగవరపు అనిల్, బొమ్మిశెట్టి ప్రసాద్, బుర్లె గురునాథం, బొగ్గవరపు శివ, వనమా ఆదినారాయణ, కొల్లిపర శ్రీనివాసరావు, వి అఖిల్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్స్ ఆధ్వర్యంలో గుంటూరు శంకర్ కంటి వైద్యశాల సౌజన్యంతో ఇసుక దర్శిలోని ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. 327మంది హాజరయ్యారు. వీరిలో 207మందిని శస్త్ర చికిత్సకు వైద్యులు రిఫర్ చేశారు. ఈ క్యాంపుకు హాజరైన పురుషులు, మహిళలకు వేర్వేరుగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. టిడిపి బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు కృషి చేస్తున్నారని తెలిపారు. అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరీక్షా కేంద్రంలో వసతులు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి - రేపల్లె

పరీక్షా కేంద్రాల వద్ద ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆర్డీఒ హేలా షారోన్ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆమె బుధవారం పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, మెడిసిన్స్, విద్యార్థులకు అవసరమైన ఇతర వసతులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా జరుగుతున్నట్లు తెలిపారు. పరీక్షల్లో అవాంతరాలు, చూచి రాతలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని అన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - చీరాల

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయని తాజా మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. మండలంలోని తోటవారిపాలెంలో రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో రూ.3.55కోట్లతో అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరించారు. వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ముందుకు నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు శ్రమిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శోభారాణి, పంచాయితీ రాజ్ డిఈ శేషయ్య, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, వైసిపి జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, పర్వతనేని శ్రీనివాసరావు, బుర్ల మురళి, గొలకారం సాంబశివరావు, డేగల నాగేశ్వరరావు, గుమ్మడి చిన్న బాబు, అందే సుబ్బారాయుడు, ఎపీఎం సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజలకు అందుబాటులో ఉంటా

ప్రజాశక్తి - పంగులూరు

మంత్రి పదవి తనకు ముఖ్యం కాదని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటమే తనకు ముఖ్యమని ఎంఎల్ఏ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కల్లంవారిపాలెంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి 155సీట్లు సాధిస్తుందని చెప్పారు. టిడిపిని గెలిపిస్తే గ్రామంలో సిమెంట్ రోడ్లు, లింకు రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామని అన్నారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికీటి సూపర్ సిక్స్ పథకాలు వివరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, టిడిపి నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, రామసుబ్బారావు, వలపర్ల సుబ్బారావు, చింతల సహదేవుడు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం : కలెక్టర్

రూ.104.73 కోట్ల పెట్టుబడి రాయితీ విడుదల

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మిచాంగ్ తుపానుతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకుని కొండంత భరోసా ఇచ్చిందని కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. తుపానుతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారాన్ని తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో బుధవారం బటన్ నొక్కి ప్రారంభించారు. జిల్లాలో నష్టపోయిన రైతులకు రూ.104.73కోట్ల పెట్టుబడి రాయితీ నగదును ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ చెక్కు రూపంలో పంపిణీ చేశారు. జిల్లాలోని 64,634.08 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు తుపాను ప్రభావంతో దెబ్బతిన్నాయని అన్నారు. విపత్తుతో పంట దిగుబడులు తగ్గిపోయాయని అన్నారు. 93,471మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పరిహారాన్ని రైతుల ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయంతో కౌలు రైతులకు మేలు జరిగిందని రైతు మోషే తన అనుభూతిని పంచుకున్నారు. 1.20ఎకరాల్లో ధాన్యం సాగు చేయగా తుపానుతో తడిచిపోయిందని వివరించారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు చెప్పారు. మిల్లులో ధాన్యం అమ్మిన 13రోజులకే డబ్బులు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపి నందిగం సురేష్, ఎంఎల్‌ఎ కోన రఘుపతి, చీరాల తాజా మాజీ ఎంఎల్ఎ కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి వేమూరు ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రామకృష్ణ, డిడి విజయనిర్మల, ఉద్యానవన శాఖ ఎడి జెన్నమ్మ, ఎపీఎంఐపి పిడి వెంకటరమణ, నాయకులు ప్రసాదరావు పాల్గొన్నారు.

రైతులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్

బాలినేని అబద్ధాలు చెప్పటం మానుకో

• మోసాలకు కేరాఫ్ బాలినేని • ప్రెస్‌మీట్‌లో దామచర్ల జనార్ధనరావు విమర్శ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వయస్సులో పెద్దవాడైన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అబద్ధాలు చెప్పటం మానుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు హితవు పలికారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2003లో తన తాత దామచర్ల ఆంజనేయులు ఎకరా స్థలం షాదీఖానాకు కేటాయించారని, అప్పటి ఎంపి లాల్‌జాన్ బాషా శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. తరువాత కాలంలో అప్పటి ఎంపి కరణం బలరామకృష్ణమూర్తి ఎంపి నిధులు కేటాయించారని అన్నారు. 2014లో తాము రూ.కోటితో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రారంభించామని గుర్తు చేశారు. తాజాగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి షాదీఖానాను ప్రారంభించి తమ హయాంలోనే నిర్మించామని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే తాము కోర్టుకెళ్ళామని అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. కోర్టుకెళ్ళింది ఎవరో, 25వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని ఎలా మోసం చేశారో ప్రజలకు తెలుసన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ఎవరు శంకుస్థాపన చేశారు? ఎవరి కాలంలో ఎంత పూర్తయిందో అందరికీ తెలుసన్నారు. నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ నిధులు ఇవ్వకుండా ప్రాజెక్టును జాతికి అంకితం చేయటం ఏమిటని అన్నారు. వైసిపి నాయకులు చేసే పనులకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రతి నిరుపేదకు రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, టిడిపి నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, పఠాన్ హనీఫ్ ఖాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధనరావు

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి : నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి గెలుపుకు టిడిపి, జనసేన సమన్వయంతో పనిచేయాలని టిడిపి, జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన ఉమ్మడి విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. 40రోజులు మాత్రమే సమయం ఉన్నదని అన్నారు. అపోహలు వీడి పనిచేయాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల క్యాలెండరును ప్రతి ఇంటింటికి తీసుకువెళ్లాలని అన్నారు. వైసిపి రద్దు చేసిన 27 ప్రజా ఉపయోగ పథకాలను ప్రతి ఇంటికీ వివరించాలని కోరారు. తాము అధికారానికి వస్తే వాటిని తిరిగి కొనసాగిస్తామని తెలిపారు.

సబ్సిడీపై సోలార్ విద్యుత్ యూనిట్లు

ప్రజాశక్తి - అద్దంకి

కేంద్రం ప్రభుత్వం సోలార్ ప్లేట్స్‌తో దేశంలోని కోటి కుటుంబాలకు 300యూనిట్ల వరకు ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డిఇ నల్లూరి మస్తానరావు తెలిపారు. స్థానిక సింగరకొండ రోడ్ లోని విద్యుత్ సబ్ డివిజనల్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులు సౌర శక్తిని ఉపయోగించుకొని విద్యుత్ ఆదా చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో ప్రతి ఒక్కరూ ఉచిత విద్యుత్ పథకం కొరకు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా లేదా ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పచ్చదనం మరింత స్వచ్ఛమైన భవిష్యత్తు కొరకు సోలార్ విద్యుత్ పథక ఉద్యమంలో చేరాలని కోరారు. నియమ నిబంధనల మేరకు ఒక కెవివి విద్యుత్ వాడకం దారులు సోలార్ విద్యుత్ పథకం ద్వారా నమోదు చేసుకోవడానికి రూ.55వేల ఖర్చు అవుతుందని తెలిపారు. దానిలో కేంద్ర ప్రభుత్వం రూ.30వేల సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. 2కెవివి (200 యూనిట్లు) యూనిట్లకు రూ.1లక్ష ఖర్చు అవుతుందని, వీటిలో రూ.60వేలు సబ్సిడీ వస్తుందని, 3కేవివి (300యూనిట్లు) విద్యుత్ వాడకం వినియోగదారులైతే రూ.1.40లక్షలు ఖర్చవుతుందని, దానిలో రూ.78వేలు సబ్సిడీ వస్తుందని తెలిపారు. పథకంలో పేర్లు నమోదు చేసుకొని సోలార్ పంపు సెట్ల ద్వారా రోజులో 3 నుండి 4.5 యూనిట్లు ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అంటే ఒక నెలకి 135యూనిట్లు ఉత్పత్తి అవుతుందని అన్నారు. ఒక నెలకు 100యూనిట్లు అవసరం అనుకుంటే మిగిలిన 35యూనిట్ల విద్యుత్తును ప్రభుత్వమే ఒక యూనిట్‌కు రూ.4.50 చొప్పున కొనుగోలు చేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికి ఉచిత సోలార్ విద్యుత్ పథకంలో తమ పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని పొంది విద్యుత్ ఆదాయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ఏడి సత్యనారాయణ, ఏఈ బాల కోటేశ్వరరావు, ఈఆర్ఓ రమేష్, జెఎఆర్ఓ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఇ నల్లూరి మస్తానరావు

ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉపకార వేతనాలకు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండ మంజులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు దీన దయాల్ స్పర్శ యోజన స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. పాఠశాల్లో బుధవారం జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. గత సంవత్సరం అక్టోబర్ నెల్లో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో ఆ విద్యార్థులు పాల్గొన్నట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.6వేల ఉపకార వేతనంతోపాటు పాటు చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ఏపీ సర్కిల్‌చే సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారని ఆమె తెలిపారు. టెస్టులో గెలుపొందిన విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయులను అద్దంకి ఐపిఓ విష్ణు, కొండ మంజులూరు పోస్టుమాస్టర్ తిరుమలయ్య, పాఠశాల హెచ్‌ఎం అనిత, పేరెంట్స్ కమిటీ, గ్రామ పెద్దలు అభినందించారు.

బాధితులకు సహాయం అందజేస్తున్న వుసా రాజేష్

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని చావలి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇళ్లు కాలిపోయి నిరాశ్రములైన సిగిరిశెట్టి యానాధరావు కుటుంబానికి జనసేన నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాదంలో ఇంటితో పాటు వస్తువులు కూడా పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిన యానాదిరా కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని జనసేన నాయకులు ఊసా రాజేష్ తెలిపారు. కుటుంబానికి 75 కేజీల బియ్యంతో పాటు రూ.50వేల విలువైన సామాగ్రి, నిత్యవసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, జనసేన మండల ఉపాధ్యక్షులు దాది సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కాలువ గుప్తా, గ్రామ ఉపాధ్యక్షులు రమేష్, రంగా, తిరుపతిరావు, పెద్దయ్య, చాపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ కె సురేష్

మద్యం విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - కారంచేడు

మద్యం అక్రమంగా విక్రయిచే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె సురేష్ హెచ్చరించారు. కారంచేడు గ్రామంలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్నారన్న ప్రాథమిక సమాచారంతో తన సిబ్బందితో కలిసి బుధవారం దాడులు చేశారు. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని 10మద్యం బాటిల్లను స్వాధీన చేసుకున్నారు. మండలంలో నిషేధిత వస్తువులు, అక్రమ మద్యం, ఇసుక రవాణా వంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

తహశీల్దారుకు గ్రామస్తుల వినతి

దారి చూపాలని వినతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్రవారిపాలెంకు దారి చూపాలని కోరుతూ గ్రామస్తులు తహశీల్దారు ఎం.భవాని శంకర్‌ను వినతి పత్రం అందజేశారు. శింగరాయకొండ నుంచి నర్రావారి పాలెం వెళ్లడానికి దారి లేక తాము పడుతున్న ఇబ్బందుల గురించి తహశీల్దారుకు వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న దారి రైల్వే మూడో లైన్ ఏర్పాటు కారణంగా లేకుండాపోయినటుల తెలిపారు. దారిచూపాలని గతంలో రైల్వే అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులను కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు శీలం సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి చౌటపాలెం, దాదానాయుడుపాలెం, పోలిరెడ్డిపాలెం, రామాయపాలెం, దాసిరెడ్డిపాలెం, కొండపి గ్రామాలకు చెందిన రైతులు 498 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 480 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 18 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక, అత్యల్ప, సరాసరి ధర రూ.230 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

మద్దిపాడు : మండల పరిధిలోని వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లను బోర్డు చైర్మన్ యశ్వంత్ బుధవారం ప్రారంభించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.232, అత్యల్ప ధర రూ.230 పలికినట్లు వేలం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం లక్ష్మణరావు, బోర్డు మెంబర్లు వరప్రసాద్, మారేడ్డి సుబ్బారెడ్డి, ఐటీసీలీఫ్ మేనేజర్ శివకుమార్, వెంకటేశ్వరరావు, రైతు నాయకులు అల్లూరి శేషగిరిరావు, రావి ఉమామహేశ్వరరావు, వరహాల చౌదరి, శ్రీరామమూర్తి, సుధాకర్, కాటా అంజిరెడ్డి, గంగిరెడ్డి, రాఘవరెడ్డి, రామ సుబ్బారెడ్డి, కోనూరు ఆంజనేయులు వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-మద్దిపాడు

ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ బుధవారం ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ శ్రీహరి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడింఒ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించడం ద్వారా ప్రజాస్వామ్యంలో భాగస్వాములై ప్రభుత్వాలు ఏర్పాటు లో మీ వంతు బాధ్యత నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ యం.విజయమ్మ, ఎపిఎం బి.నరేంద్ర కుమార్, ఎపిఒ ధనుంజయ వర్మ, సిసిలు, విఒఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

జరుగుమల్లి మండలం పరిధిలోని వావిలేటిపాడు గ్రామ ఉప సర్పంచి రమాదేవి, గాలి కమలాకర్‌రావు, సుదర్శి వెంకట్రావు, గాలి నరేంద్ర, పచ్చబొల్ల రమణయ్య, నరాల స్వామి, కొండలరావు, గిరిబాబు శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు బుధవారం టిడిపిలో చేరారు. కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పోరాడితేనే సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి

మాట్లాడుతున్న కొర్నెపాటిశ్రీనివాసరావు

పోరాడితేనే సమస్యలు పరిష్కారమౌతాయని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం పాలేటి ఏడుకొండలు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు 16 రోజుల పాటు సమ్మె చేసి పలు డిమాండ్లను ప్రభుత్వం నుంచి జీవోల రూపంలో సాధించకోవడం పట్ల అభినందనలు తెలిపారు. కార్మికుల సమ్మె ఫలితంగానే కనీసవేతనం రూ.21వేలు, సంక్రాంతి అలవెన్స్ రూ.1,000, చనిపోయిన కుటుంబాలకు ఉపాధి,మట్టి ఖర్చులు , రిటైర్డు బెనిఫిట్ రూ.75 వేలు ఇచ్చేయందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిపారు. సిఐటియు జిల్లా నాయకుడు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండి స్థానిక సమస్యలతోపాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లిఆంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సిఐటియు రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ కార్యదర్శి పాటిబండ్ల పద్మ, పట్టణ నాయకులు ఇట్టా నాగయ్య, రంపతోటి కోటేశ్వరరావు, టి.నరసయ్య, కె.గోవిందు, పి.చెన్నమ్మ, కోటేశ్వరి, సురేఖ,బి.ఏడుకొండలు, విజయ, డి.వెంకటేశ్వర్లు,యోగయ్య పాల్గొన్నారు.

పోతులతో మాగుంట రాఘవరెడ్డి భేటీ..

ప్రజాశక్తి-టంగుటూరు

రాఘవరెడ్డికి అభినందనలు తెలుపుతున్న పోతుల నరసింహారావు

మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావుతో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి భేటీ రాజకీయంగా చర్చకు దారి తీసింది. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావుతో చర్చించిన మాగుంట రాఘవరెడ్డి పోతుల రామారావు సోదరుడు, రైతు నాయకులు పోతుల నరసింహారావుతో బుధవారం భేటీ కావడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావుతో మాగుంట రాఘవరెడ్డి కొండపి నియోజకవర్గంలో పలు అంశాల గురించి చర్చించారు. టిడిపి తరపున రానున్న ఎన్నికలలో ఒంగోలు పార్లమెంట్ స్థానానికి మాగుంట రాఘవరెడ్డి పోటీ చేయనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మాగుంట రాఘవరెడ్డి కొండపి నియోజకవర్గంలోని రాజకీయాలతో పాటు పలు అంశాలపై దాదాపు గంటకు పైగా నరసింహారావుతో చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గం లోని రైతులు అధిక శాతం పొగాకు సాగు పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పోతుల రామారావు సోదరుడు పోతుల నరసింహారావు రైతు నాయకుడిగా, పొగాకు బోర్డు సభ్యులుగా కూడా ఉండటంతో నరసింహారావుతో పొగాకు సాగు విధానం, పెట్టుబడి, గిట్టుబాటు ధరలు తదితర అంశాలపై చర్చించారు. ఒంగోలు ఎంపీగా పోటీ చేయబోతున్న తనకు పోతుల కుటుంబం నుండి పూర్తిస్థాయి మద్దతు తెలియజేయాలన్నదే ఈ చర్చల సారాంశంగా తెలుస్తోంది. ఈ భేటీలో మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు అనుచరులు కసుకుర్తి శ్రీధర్, చిడిపోతు కోటేశ్వరరావు, రావూరి సతీష్ బాబు, పమిడి తులసిరావు, నవులూరి సురేంద్ర, గుడిపూడి నరసింహారావు, కామినేని కోటేశ్వరరావు, చిడిపోతు లక్ష్మయ్య పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్ద పీట : మేయర్

ప్రజాశక్తి...ఒంగోలు సబర్బన్

ఇంటిపట్టాలు పంపిణీ చేస్తున్న బాలినేని శచీదేవి

పేదల సంక్షేమానికి వైసిపి పెద్దపీట వేస్తుందని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. నవరత్నాలు.. పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పలు డివిజన్‌లలో లబ్ధిదారులకు బుధవారం పట్టాలు అందజేశారు. 33,31,32,49, 19,45, 22,25,26 డివిజన్లలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచిదేవి, కోడలు శ్రీకావ్య, కుమారుడు బాలినేని ప్రణీత్‌రెడ్డితో కలిసి మేయర్ పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్‌లలో జరిగిన సభల్లో లబ్ధిదారులనుద్దేశించి మేయర్ మాట్లాడారు. ఒంగోలు నగరంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఆనిధులు సాధించేందుకు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎంతో కృషి చేశారని వివరించారు. పేదల కోసం నిరంతరం పనిచేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డికి అందరూ అండగా నిలబడాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో నగర కమిషనర్ జస్వంతరావు, ఒడా చైర్మన్ శింగరాజు మీనా కుమారి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తాడి కృష్ణలత, పెద్దిరెడ్డి నియంతకుమారి, తన్నీరు నాగజ్యోతి, అంగిరేకుల గురవయ్య, ఈదర వెంకట సురేష్ బాబు, యనమల నాగరాజు, వెన్నపూస కుమారి పాల్గొన్నారు.

504 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కట్టావారిపాలెం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 504 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్కిసం సుబ్బారావు, వైస్ ఎంపిపి ఆర్.కోటరాజు, రావెళ్ల కోటరాజు, సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్రచౌదరి, పెట్లూరు ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ అనూషా, డాక్టర్ ప్రియాంక, జె.నాగరాజు, సి.కీర్తి, మండల పరిషత్ కార్యాలయ ఎఒ బ్రహ్మయ్య, పెట్లూరు పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విఒఎలకు శిక్షణ

ప్రజాశక్తి - మద్దిపాడు

మండల పరిషత్ కార్యాలయంలో విఒఎలకు రెండో రోజూ బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు క్లస్టర్ సమన్వయకర్త విజయమ్మ మాట్లాడుతూ ఆహారం, పోషణ, ఆరోగ్యం, పారిశుధ్యం పై గ్రామాల్లో అవగాహన లేని మహిళలకు అవగాహన కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో విఒఎలు, సిసిలు మూర్తి, మోహన్‌రావు, స్వర్ణలత పాల్గొన్నారు.

ఉద్యోగ ప్రకటన

File No.ESE02/18022/15/2020-B/S తేది:07.02.2024, ఆర్‌జెడి గుంటూరు వారు మా పాఠశాలలో గల ఎయిడెడ్ గ్రేడ్-2 హిందీ పండిట్ పోస్టును ఓపెన్ కాంపిటేషన్ (ఓ.సి) ద్వారా భర్తీ చేసు కొనుటకు అనుమతి ఇచ్చారు. కావున అర్హత కలిగిన మరియు టి.ఇ.టి. ఉత్తీర్ణలైన అభ్యర్థులు ప్రకటన వెలువడిన 7రోజుల లోగా దరఖాస్తు పంపుకొనవలసినదిగా కోరడమైనది.

ఇట్లు:
కరస్పాండెంట్
ఏ.కె.యం.ఆర్. ఎయిడెడ్ హైస్కూల్,
చెరుకూరు, పర్చూరు (మండలం),
బాపట్ల జిల్లా.